

# తెలుగు భాషా ఔత్సాహికులకు

# ఆహ్వానం



## కవితా మహోత్సవాలు - 2022




## ఫేస్‌బుక్ వేదికగా తెలుగు కవితల పోటీలు





మన భాష!!! మన నైజం!!!

తెలుగు ఇజం

"అగ్గిపుల్ల... కుక్కపిల్ల... సబ్బుబిళ్ళ... కాదేదీ కవితకి అనర్హం"

అని అన్నారు మహాకవి శ్రీశ్రీ...

ఆదే బాటలో అదే స్ఫూర్తితో సమాజ హితం కోసం

సదా సమరం సాగించేదే సాహిత్యం....

అలాంటి సాహిత్యాన్ని విశాలంగా విస్తృత పరుస్తూ...

కలం కదిలించే కళాకారులను వెలుగులోకి తీసుకురావాలనే

సదుద్దేశంతో **తెలుగు ఇజం** సగర్వంగా

ప్రకటిస్తుంది...

## ఫేస్‌బుక్ వేదికగా తెలుగు కవితల పోటీలు



మన భాష!!! మన నైజం!!!

తెలుగు ఇజం



www.facebook.com/groups/teluguism

**Facebook Group : teluguism**

గమనిక :

ఈ పోటీలో పాల్గొనాలి అంటే **తెలుగు ఇజం** ఫేస్‌బుక్ గ్రూప్ మెంబర్ అయ్యి ఉండాలి.





మన భాష!!!

తెలుగు ఇజం

మన నైజం!!!



# పోటీ నిబంధనలు

ఈ పోటీలో పాల్గొనాలి అంటే ముందుగా
**తెలుగు ఇజం** ఫేస్‌బుక్ గ్రూప్‌లో జాయిన్ కావాలి.

1) సంవత్సరం పొడవునా ప్రతి ఆదివారం ఒక అంశాన్ని **తెలుగు ఇజం** ఫేస్‌బుక్ గ్రూప్‌లో ప్రకటిస్తాము.

2) ఇచ్చిన అంశంపై ఆ వారంలోనే కవిత రాసి పంపాలి.

3) వారంలో ఇచ్చిన అంశంపై మొదటి ఉత్తమమైన కవితకి రూ. 516/- నగదు బహుమతి ఇవ్వబడును.

4) కవిత్వం నాణ్యతను బట్టి సంకలనంను కూడా చేయబడును.

5) కవిత్వంలో సందర్భానుసారంగా అత్యవసరం అయితే తప్ప ఇతర భాష పదాలు వాడరాదు.

6) కులాన్ని, మతాన్ని, ప్రాంతాలను, ఇతరులను నేరుగా ఉద్దేశిస్తూ రెచ్చగొట్టే విధంగా ఉన్న కవిత్వాన్ని తిరస్కరించబడును.

మాకు వచ్చిన కవితలలో నాణ్యమైన వాటిని ఎంపిక చేసి, రచయిత పేరు మరియు ఫోటోతో పాటు వాటిని మా **తెలుగు ఇజం** మాసపత్రికలో ప్రచురిస్తాం.



మన భాష!!! మన నైజం!!!

# బహుమతులు

ప్రతి వారం మొదటి ఉత్తమమైన కవితకి రూ.516/- నగదు బహుమతి ఇవ్వబడును.



వారానికి ఒకసారి జరిగే కవితల పోటీల్లో పలుసార్లు గెలుపొందిన

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి స్వర్ణ, రజత, కాంస్య పతకాలను

కళావేదికలో **తెలుగు ఇజం** అందజేస్తుంది.

ఫిబ్రవరి - 2023 మొదటి వారంలో

**తెలుగు ఇజం** నిర్వహించే కళావేదికలో విజేతలకు

ప్రముఖ వ్యక్తులతో సన్మాన కార్యక్రమాలు జరుపబడును.

ఈ కవితా మహోత్సవములో పాల్గొన్న వారందరూ ఆహ్వానితులే.





మన భాష!!!

మన నైజం!!!



తెలుగు ఇజం

"కవిత్వంతో కొంత సమయం కాకుండా కవిత్వానికి ఎంతో సమయం"

అన్న మాటకి ధీటుగా ఒక్కసారి ప్రకటించే పోటీకాదు....

నిరంతరం వారం వారం సాగే అక్షర సమరం ఇది...

పోటీదారులు మీరే... వీరవిజేతలు మీరే.....

మనసు తాకేలా, ప్రకృతి పులకించేలా

ఎన్నో అద్భుతమైన అంశాలు ఇవ్వడమే మా వంతు ...

వాటిని వర్ణిస్తూ కవిత్వం చేయడం మీ వంతు...

నిరంతరం సాగే ఈ కవితా మహోత్సవంలో భాగస్వామ్యం అవ్వండి....

**తెలుగు ఇజం** ప్రయత్నాన్ని విజయవంతం చేయండి...

తెలుగుని వెలిగించడంలో కాగడలా కదలిరండి...

**వేదిక మాది - ప్రయత్నం మీది - గెలుపు మన తెలుగు భాషది!!!**



మన భాష!!! మన నైజం!!!

# తెలుగు ఇజం

తెలుగు భాష మణిహారం...
ప్రతి అక్షరం ఓ ఉషోదయపు కిరణం
ప్రతి పదం ప్రేమతో ఉప్పొంగే ప్రాణం

అమ్మపాలలోని కమ్మదనంలా
ప్రతి పదం కదం తొక్కుతూ కదంతాలు చేస్తూ
హృదయపు మందిరాలకు చేర్చడమే మా కర్తవ్యం...

అన్యభాషల ఆధిపత్యపు పునాదులను చీల్చుతూ
ఆది ఆంధ్ర భాష మొలకెత్తితే, ఆ తేనెలొలుకు తెలుగు భాషను
ప్రపంచతెరపై ప్రదర్శించడం మా నైజం...

తెలుగు భాష విప్లవ వీరుల గుండెల నుండి పుట్టిన పోరాటశక్తిని
పుణికిపుచ్చుకుని, తెలుగు భాషాభిమానులను సంఘటితం చేస్తూ
సాధికారత వైపు సాగే సాహసమే మా ఆశయం...

తెలుగుకు వెలుగులు అద్దుతూ భావితరాలకు నేటి తరాలు అందించే
బృహత్తర మహాసంకల్పంతో తెలుగును వెలిగించుతూ
ఖండాంతరాలకు ఖ్యాతిని ప్రసరింపజేయడమే మా ఇజం... **తెలుగు ఇజం**

## తెలుగు పలుకుల సవ్వడి – సప్తవర్ణాల సింగిడి

/teluguism /teluguism9 /telugu_ism

www.teluguism.com